# అనారోగ్యంతో మరణించిన హెూంగార్డు కుటుంబానికి..

## ఆర్థిక సహాయం అందించిన జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఐపీఎస్



**అనకాపల్లి, పెన్ పవర్, అక్టోబర్ 10 :** అనకాపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తూ.. అనారోగ్యంతో మరణించిన పొట్నూరి రవికుమార్ కుటుంబానికి ఉమ్మడి విశాఖ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డులు ఒక రోజు డ్యూటీ అలవెన్స్ మరియు ఇతర నగదు మొత్తం రూ.4,10,695ల చెక్కు తన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఐపీఎస్ మృతి చెందిన హెూమ్ గార్డ్ భార్య కనక మహాలక్ష్మీకి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. అనకాపల్లి ట్రాఫిక్ విభాగంలో పనిచేస్తూ అనారోగ్యంతో మరణించిన హెూంగార్డు పొట్నూరి రవికుమార్కు సంతాపాన్ని తెలియజేసి, ఆయన భార్య కనక మహాలక్ష్మీ ని ఓదార్చి భరోసా కల్పించారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో పనిచేస్తున్న హెూంగార్డు ఎవరైనా విధి నిర్వహణలో మరణించినా లేదా పదవి విరమణ పొందినా వారికి ఆర్థికంగా ఆదుకునేందుకు అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా లలో పనిచేస్తున్న హెూంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే ఒక రోజు డ్యూటీ అలవెన్స్ ను ఆర్థిక సహాయంగా అందచేస్తారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్ ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం | మన్యం | విజయనగరం | విశాఖపట్నం | అనకాపల్లి | అల్లూరి జిల్లా

# గర్ల్స్ విజన్ ఫర్ ది ఫ్యూచర్





- అంతర్జాతీయ బాలికల దినోత్స వం
- ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హరీంధర్ ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం అక్టోబర్ 10 :** అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి.జగదీ శ్వరరావు అధ్యక్షతన జిల్లా కలెక్టర్ హరీంధర్ ప్రసాద్ వారు ముఖ్య అతిథిగా బిల్ జంక్షన్ సమావేశ మందిరం నందు గురువారం న సమావేశం నిర్వహించారు. ఈ సమావేశ%శీ%లో డా.పి.జగదీశ్వర రావు వారు మాట్లాడుతూ బాలురు మరియు బాలికల నిష్పత్తి సమానంగా ఉండాలని మన విశాఖ జిల్లాలో ప్రతీ 1000 మంది బాలురకు 942 బాలికలు కలరని, ఈ నిష్పత్తి సమానంగా ఉండేలా చూడాలని ఆరోగ్య సిబ్బందిని మరియు ఐ.సి.డి.ఎస్, డీ.ఈవో కార్యాలయం, మహిళా పోలీస్ వారి సహకారంతో అవగాహన సదస్సులు నిర్వహిం చాలని సూచించారు. ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ వారు మాట్లాడుతూ పిసి%d% పి.ఎన్.డి టి. యాక్ట్ ప్రకారం అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రము లన్ని కూడా లింగ నిర్ధారణ పరీక్షలు చేయరా దని, నిబంధనలు అతిక్రమించినచో కటినమైన చర్యలు తీసుకొనబడునని మరియు బాలికలు అన్ని రంగాలలోను ముందున్నారని కొనియా డారు. బాలికల హక్కులు ఉల్లంఘనకు వ్యతిరేఖంగా ప్రపంచ వ్యాప్తంగా ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సవాళ్ళను ప్రపంచానికి తెలియచేయడానికి అక్టోబర్ 11, 2012 నుండి ప్రతీ సంవత్సరం అంతర్జాతీయ బాలికల దినోత్సవం జరుపుకుంటున్నారు. బాలికలకు తమ హక్కుల పట్ల అవగాహన కల్పించటానికి లింగ వివక్ష రూపుమాపటానికి మహిళా సాధికారత కోసం పోరాటం అనేది బాలికా దినోత్సవం లక్ష్యం. ఈ ఏడాది "గర్ల్స్ విజన్ ఫర్ ది ఫ్యూచర్" (భవిష్యత్ కోసం బాలికల విజన్) అనే థీమ్ తో అంతర్జాతీయ బాలికల దినోత్స వం జరుపుకొంటున్నాం. ఆడపిల్లల పట్ల వివక్షతకు తావు లేకుండా ప్రతీ ఒక్కరూ కృషి చేసినప్పుడే అడా మగ వ్యత్యాసాలు తొలగిపోతాయని తెలియచేసారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా లో గల ప్రభుత్వ పాటశాల పిల్లలకు "సేవ్ గర్ల్ చైల్డ్" అంశం పై వ్యాస రచన, వ్యక్తృత్వ పోటీలు, పెయింటింగ్ పోటీలు మొదలగు వాటిపై నిర్వహించి జిల్లా విద్యాధికారి శ్రీమతి ఎల్.చంద్రకళ వారి పర్యవేక్షణలో విజేతల జాబితా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారికి నివేదించారు. దీని ప్రకారం వ్యాస రచన పోటీలో ఎం.జ్యోషిక, యల్లపువానిపాలెం, జడ్పీ హైస్కూల్, ప్రథమ బహుమతి రూ. 5,000/- ఎం.హాసిని, స్కూల్ పద్మనాభం, ద్వితీయ బహుమతి రూ.3,000/- ఎల్.వర్షిణి, గవర్నమెంట్.హై స్కూల్, పెందుర్తి, తృతీయ బహుమతి రూ.2,000/- పెయింటింగ్ పోటీలో వై.నీతూ అక్షయ, గాజువాక, జడ్పీ హైస్కూల్, ప్రథమ బహుమతి రూ. 5,000/- సామ్ అబ్రహం, %ు్ర% హై స్కూల్ నడుపూరు, ద్వితీయ బహుమతి రూ.3,000/- పి.చాందిని, జడ్పీ. హై స్కూల్, కణితి, తృతీయ బహుమతి రూ.2,000/- వ్యక్తృత్వ పోటీలో ఆర్.ప్రవల్లిక, జడ్పీ హైస్కూల్, సి.హెచ్.అగ్రహారం, ప్రథమ బహుమతి రూ. 5,000/- పి.అచ్యుతరావు, స్కూల్ నరవ, ద్వితీయ బహుమతి రూ.3,000/- బి.ఆదిత్య, జడ్పీ బాయ్స్ హైస్కూల్, గోపాలపాలెం తృతీయ బహుమతి రూ.2,000/- ఈ బహుమతులన్నీ చెక్ రూపంలో విజేతలకు జిల్లా కలెక్టర్ వారి చేతుల మీదుగా అందజేసారు. తదుపరి ఐ.సి.డి.ఎస్. పి.డి డా.గొంప జయదేవి వారు మాట్లాడుతూ అనాధ బాల బాలికలు ఎవరైనా తమవద్దకు తీసుకువచ్చినట్లయితే వారి సంరక్షణ బాధ్యతలు తీసుకుని శిశు గృహ కేంద్రములలో వారిని చేర్పిస్తామని తెలియచేస్తారు.

తదుపరి జిల్లా విద్యా శాఖాధికారి ఎల్.చంద్ర కళ వారు మాట్లాడుతూ బాలికలైనా, బాలురైనా సమానమని, బాలురతో సమానంగా బాలిక లకు విద్య నేర్పించాలని, దానివలన వారు మంచి స్థితికి రాగలరని తెలియచేసారు.

తదుపరి వి.జి.హెచ్ గైనకాలజిస్ట్ డా.ఉషా ప్రసాద్ వారు మాట్లాడుతూ బాలికలు ఏదైనా సాధించాలని అంటే బాలురకన్నా అధికంగా కష్ట పడతారని సమానబావాలు కలుగచేసే విధంగా తల్లితండ్రులు నిర్దేశించాలని తెలియచేసారు.

తదుపరి డా.ఎస్.జీవనరాణి, జిల్లా వ్యాది నిరోధక టీకాల అధికారి వారు మాట్లాడుతూ ఆడపిల్లను రక్షించుకుందాం, అమ్మతనాన్ని కాపాడుకుందాం అనే బాలికలు చదువుకోవడం వలన మంచి ఉన్నత స్థితికి ఎదుగుతారని తెలియచేసారు. తదుపరి చివరగా లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరం అడయినా, మగయినా గర్భం సమయంలో స్కానింగ్ కేంద్రమునందు నిర్ధారణ చేయరాదని తెలియచేస్తూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరుపున తెలియచేస్తూ శ్రీ బి.నాగేశ్వర రావు, డెమో వారు ధన్యవాదాలు తెలియచేస్తూ సమావేశాన్ని ముగించారు.

ఈ సమావేశం నందు ప్రోగ్రాం అధికారులు, మరియు ఐ.సి.డి.ఎస్ సిబ్బంది, విద్యా శాఖ సిబ్బంది, బి.నాగభూషణం, మరియు జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.






# జోన్ 5లో..

# పైసలిస్తే ప్లాన్‌తో పనేముంది!





**ఎన్ఏడి, పెన్ పవర్, అక్టోబర్ 10 :** నవ్విపోదురు గాక నాకేమి సిగ్గు అన్నట్లుగా మారింది పట్టణ ప్రణాళిక విభాగంలో జోన్ 5, సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ, టిపిఓ తీరు! నిబంధనలకు వ్యతిరేకంగా జరుగుతున్న నిర్మాణాలను అడ్డుకోవలసిన వారే, అడ్డగోలుగా లక్షల రూపాయల అవినీతికి పాల్పడుతూ.. ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొడుతున్నారు! టౌన్ ప్లానింగ్ నిబంధనలు ప్రకారం ఇండివిడ్యువల్ రెసిడెన్షియల్ బిల్డింగ్ అనుమతులతో (అపార్ట్మెంట్లు) మాదిరిగా గ్రూప్ హౌస్ నిర్మిస్తున్న పట్టించుకోకపోవడంపై బిల్డింగ్ యజమానితో కుమ్మక్కై లక్షల్లో ముడుపులు తీసుకున్నారనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయి! చిన్నపాటి రేకుల షెడ్ నిర్మించుకోవాలంటే సవాలక్ష ఆంక్షలు పెట్టే, సచివాలయం వార్డ్ ప్లానింగ్ సెక్రటరీలు, రియల్ ఎస్టేట్ బిల్డర్లు ఇష్టారాజ్యంగా కడుతుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ..నిర్మాదారుడుకు సహకరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి! టౌన్ ప్లానింగ్ నిబంధనలనే తుంగలో తొక్కుతుంటే చూసి చూడనట్లు వ్యవహరించడం సర్వత్ర చర్చనీయాంశమైయింది!

**వివరాల్లోకి వెళితే..**

జీవీఎంసీ నుంచి తీసుకున్న అనుమతులు..

గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్, జ్ఞానాపురం, జోన్ 5 పరిధి, జీవీఎంసీ 90వ వార్డు, 309 సచివాలయం పరిధి, బుచ్చిరాజుపాలెం, సాకేతుపురం, డివిజన్ 57, సర్వే నెం.72/4ఏ1, బిఏ.నెం.1086/5678/బి/జెడ్5/ఎస్ఏఎవమ్/2023తో నిర్మిస్తున్న గ్రౌండ్, ఫస్ట్, సెకెండ్ ఫ్లోర్లకు ఇండివిజ్యువల్ రెసిడెన్సియల్ బిల్డింగ్ అనుమతులు తీసుకున్నారు.

**ప్లానింగ్ సెక్రటరీ, టిపిఓ అనధికార అక్రమ అంతస్తులకు ప్రోత్సాహం..**

జీవీఎంసీ నుంచి తీసుకున్న ప్లాన్ ప్రకారం గ్రౌండ్, ఫస్ట్, సెకెండ్ ఫ్లోర్లకు సెల్లార్ లేకుండా మూడు ఫ్లోర్లు అంటే మూడంతస్తులకు అనుమతులు తీసుకున్నారు. మరో అదనపు అంతస్తు నిర్మించడానికి ఆన్లైన్ అనుమతులు రాకపోవడంతో దొడ్డిదారిన ప్లానింగ్ సెక్రటరీ, టిపిఓకి లక్షల్లో ముడుపులు ముట్టజెప్పి, నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమంగా అదనపు అంతస్తు కట్టించారనే ఆరోపణలు స్థానికుల నుంచి వెల్లువెత్తుతున్నాయి!

**తీసుకున్న ప్లాన్ అనుమతులకు వ్యతిరేకంగా నిర్మాణం..**

పట్టణ ప్రణాళిక విభాగం నుంచి గ్రౌండ్, ఫస్ట్, సెకెండ్ అంతస్థులకు అనుమతులు పొందారు. తీసుకున్న అనుమతులు ప్రకారం గ్రౌండ్‌లో ఒక్క ప్లాట్, ఫస్ట్ ఫ్లోర్‌లో రెండు, సెకెండ్ ఫ్లోర్‌లో ఒక ప్లాట్ చొప్పున మొత్తం మూడు అంతస్తులకు నాలుగు ప్లాట్లు కట్టాలి. అలా కట్టకుండా అంతస్తుకి మూడు ప్లాట్లు చొప్పున మూడు అంతస్తులకు తొమ్మిది ప్లాట్లగా మార్చడమే కాకుండా సెల్లార్‌లో కూడా రెండు ప్లాట్లు నిర్మించి, నాలుగు ప్లాట్ల ప్లాన్‌తో పదకుండు ప్లాట్లు కట్టడానికి 309 సచివాలయం ప్లానింగ్ సెక్రెటరీ, టిపిఓ బిల్డర్ కు కొమ్ముకాస్తున్నారని, అందుకే ఈ బిల్డింగ్ పైపు కన్నెత్తి చూడటం లేదనే స్థానికులు ఆరోపణలు నిజమే అనిపిస్తుంది!

**బిల్డింగ్ చుట్టు కనీసం వదలని సెట్‌బ్యాక్‌లు..**

బిల్డింగ్ చుట్టూ ఉండవలసిన సెట్‌బ్యాక్‌లు.. ఫ్రంట్ సెట్‌బ్యాక్ నాలుగున్నర అడుగులు, రేర్ మరియు సైడ్ వన్, సైడ్ టు సెట్‌బ్యాక్‌లు మూడు ప్రక్కల మూడు అడుగులు చొప్పున ఉండాలి. కానీ నాలుగు దిక్కుల సరైన సెట్‌బ్యాక్‌లు వదలకుండా నిర్మాణం చేస్తున్నారు. అంతేకాకుండా ప్రస్తుతం నిర్మాణములో ఉన్న రెండు బిల్డింగ్‌లు మధ్యలో ఉండవలసిన ఆరు అడుగులు సెట్ బ్యాక్‌లు లేకుండా పక్క పక్కనే బిల్డింగ్ నిర్మాణాలు చేస్తున్నారు. ఏదైనా అనుకోని ప్రమాదాలు జరిగితే భారీ ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఎక్కువగా ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు!

**ఫ్రంట్ టేర్కాస్ అనుమతులతో బ్యాక్ టేర్కాస్ నిర్మాణం..**

పట్టణ ప్రణాళిక విభాగం నుంచి తీసుకున్న ప్లాన్ ప్రకారం కుడిపక్క ఫ్రంట్ టేర్కాస్‌తో అనుమతులు తీసుకొని, బ్యాక్‌సైడ్ ఎడమ ప్రక్క టేర్కాస్‌గా మార్చి ఇష్టాసారంగా నిర్మాణం చేస్తున్నా.. స్థానిక ప్లానింగ్ సెక్రటరీ పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న తీరు.. బిల్డర్తో కుమ్మక్కయ్యారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి!

- నాలుగు ప్లాట్ల అనుమతులతో పదకుండు ప్లాట్లగా కట్టిన వైనం!
- ఫ్రంట్ టేర్కాస్ ప్లాన్తో బ్యాక్ టేర్కాస్‌గా మార్చి నిర్మాణం!
- గ్రౌండ్, ఫస్ట్, సెకండ్ ప్లాన్ తీసుకొని అక్రమంగా మరో అదనపు అంతస్తు నిర్మాణం!
- రెసిడెన్సియల్ ప్లాన్‌తో అపార్టుమెంట్‌గా ప్లాట్లు నిర్మాణం!
- నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మాణం జరుగుతున్నా చర్యలు శూన్యం!
- యూనిట్లు డివేషన్‌కు నోటిసులిచ్చి చేతులు దులుపుకున్న ప్లానింగ్ సెక్రటరీ!
- గ్రేటర్ కమిషనర్, చీఫ్ సిటీప్లానర్, ఏసిపిపై విమర్శల వెల్లువ!

**సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ ఫోన్ వివరణ..**

ఇంత దర్జాగా గ్రౌండ్, ఫస్ట్, సెకెండ్ అనుమతులు తీసుకొని, నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమంగా అదనపు అంతస్తు నిర్మించడమే కాకుండా బిల్డింగ్ చుట్టూ కనీసం షెడ్‌బ్యాక్ వదలకుండా.. ఫ్రంట్ టేర్కాస్‌ను బ్యాక్ లెఫ్ట్ టేర్కాస్‌గా మార్చి, ఇష్టాసారంగా నిర్మాణం జరుగుతుందని, యూనిట్లు డివేషన్ కూడా ఉందని చెప్పినప్పటికీ సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ మాత్రం నోటీసులు ఇచ్చామని నిర్లక్ష్యం సమాధానం చెప్పడంపై పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. దీనిపై గ్రేటర్ కమిషనర్, చీఫ్ సిటీ ప్లానర్, ఏసిపి నిర్లక్ష్యంగా వ్యవహరించుటకు ఉంటాయి. వ్యవహరించడంపై స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా 309 సచివాలయం పరిధిలో జరుగుతున్న నిర్మాణాలపై నిగ్గు తేల్చాలని స్థానికులు కోరుకుంటున్నారు!

# రైతులకు సరైన గిట్టుబాటు లభించాలి...





## కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**పార్వతీపురం పెన్ పవర్ అక్టోబర్ 10 :** జిల్లాలో రైతులు పండించిన ధాన్యానికి సరైన గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది ఖరీఫ్ లో 2.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అందులో 2.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు అనుమతించినట్లు చెప్పారు.

ధాన్యం సేకరణలో ముందస్తు ఏర్పాట్లపై జిల్లాస్థాయి ధాన్యం సేకరణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గురువారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది.

జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్. శోభిక, పార్వతీపురం,సీతంపేట ఐటిడిఏల ప్రాజెక్ట్ అధికారులు అశుతోశ్ శ్రీవాస్తవ, యశ్వంత్ కుమార్ రెడ్డి లతో కలిసి ధాన్యం సేకరణపై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది రైతులకు అధిక దిగుబడి వచ్చేలా అధికారులు కృషిచేశారని, తద్వారా జిల్లాలో ధాన్యం దిగుబడి పెరిగే అవకాశం ఉందని అన్నారు. ధాన్యం సేకరణలో రైతులకు మంచి గిట్టుబాటు ధర లభించేలా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కొనుగోలు ప్రక్రియలో అధికారులందరూ సమన్వయం చేసుకుంటూ విజయవంతంగా పూర్తిచేయాలని తెలిపారు. ధాన్యం సేకరణలో ఎక్కడా ఎటువంటి సమస్యలు తలెత్తరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన గన్నీ సంచులు, రవాణా ఏర్పాట్లు, కొనుగోలు ప్రక్రియకు అవసరమైన పరికరాలు అన్ని సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు అనంతరం రైతులకు నగదు చెల్లించేందుకు వీలుగా ఖచ్చితత్వంతో కూడిన బ్యాంకు ఖాతాలను రైతుల నుంచి ముందుగా పొందాలని కలెక్టర్ వివరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించిన ఊరుకోబోమని, మిల్లర్లకు సహకరిస్తామని, అలాగే మిల్లర్లు కూడా రైతులకు సహకరించాలని రైస్ మిల్లర్ల యజమానులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి కె.రాబర్ట్ పాల్, పౌర సరఫరాల మేనేజర్ మరియు ఇన్ ఛార్జ్ జిల్లా సరఫరాల అధికారి శ్రీనివాసులు, ఆర్.టి.ఓ ఎం.శశికుమార్, డీసీఓ పి.శ్రీరామమూర్తి, జీసీసీ డివిజనల్ మేనేజర్ వి.మహేంద్రకుమార్, సీతంపేట జీసీసీ కృష్ణ మిలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మిల్లర్ల యజమానులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కుమారి క్యాటరింగ్ అధినేత దవళ గోపాల్ బ్రదర్స్..







## ఆర్థిక సహాయంతో గుడ్డ సంచులు పంపిణీ

## ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బెహరా భాస్కరరావు

**గోపాలపట్నం, పెన్ పవర్, అక్టోబర్ 10 :** జీవీఎంసీ 92 వ వార్డు, గోపాలపట్నం రైతు బజార్ లోపల జెడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ కుమారి క్యాటరింగ్ అధినేత ధవళ గోపాల్%d%బ్రదర్స్ ఆర్థిక సహాయంతో పర్యావరణ పరిరక్షణలో భాగంగా చేతి సంచులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు బెహరా భాస్కరరావు పాల్గొని ఆయన చేతుల మీదగా బ్యాగ్స్ పంపిణీ చేశారు. బజారుకు వెళ్లేటప్పుడు గుడ్డ సంచి పట్టుకొని వెళ్లాలని సూచించారు. పర్యావరణ పర్యరక్షణ కొరకు కృషి చేస్తున్న జెడి ఫౌండేషన్ సభ్యులను మరియు శ్రీ కుమారి క్యాటరింగ్ అధినేతలను బెహరా అభినందించారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ ఎస్టేట్ అధికారి నారాయణరావు, పిన్నమనేని శ్రీనివాస్, ధవళ మోహన్, గోల్కొండ శ్రీనివాసరావు, బెహరా సత్యనారాయణ, పెద్దమల్ల నవీన్,ముక్క శివాజీ, జెర్రిపోతుల ఈశ్వరరావు, మద్ది రమేష్ రెడ్డి, కరణం కన్నారావు కాళ్ళ జగదీష్, జెడి ఫౌండేషన్ సభ్యులు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఖ

# 35 వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

- వాల్తేరు డిపోలో నెలకొన్న
- సమస్యలను వెంటనే పరిష్కరించాలి:ఎన్ యం యుఏ




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం అక్టోబర్10:** వాల్తేరు డిపోలో నెలకొన్న అపరిష్కృత సమస్యలపై మేనేజ్మెంట్ దుందుడుకు చర్యల వల్ల, ఎంక్వయిరీ పేరట వేధింపులు ఎదుర్కొంటున్న తరుణంలో. వాల్తేరు డిపోలో నిరవధిక రిలే నిరాహార దీక్షలు ఎన్ఎంయుఏ ఆధ్వర్యంలో లక్ష్మి వారానికి 35 వ రోజు కు చేరుకుంది.,రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న ఎం ఈ రావు.ఎమ్ బి రావు.జీ పెంటయ్య.డి సత్యం.ఎస్ శ్రీను లను ఎన్ఎంయుఏ నాయకులు అభినందించి తమ హక్కులు సాధించేవరకు కార్మిక వర్గం వారి పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఉద్యమానికి సంఘీభావం తెలిపిన ప్రతి ఒక్కరికి ఎన్ఎంయుఏ అభినందనలు తెలియజేశారు. నేటి శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి, కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉద్యోగులను చైతన్యపరిచి, నేటి దీక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన డివిజనల్ కార్యదర్శి ఎ.కె. శివాజీ, డిపో అసిస్టెంట్ సెక్రటరీ డిఎస్ఆర్ రాజు మరియు డిపో కమిటీ సభ్యులు ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలియజేసారు.

# 15 న సాలూరులో మినీ జాబ్ మేళా... సాయి కృష్ణ చైతన్య



**పార్వతీపురం పెన్ పవర్ అక్టోబర్ 10 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉపాధికల్పనలో భాగంగా ఈ నెల 15వ తేదీన సాలూరులో మినీ జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సాయికృష్ణ చైతన్య పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన జారీచేశారు. 10వ తరగతి, ఇంటర్, ఐటిఐ, ఏదైనా డిగ్రీ చదువు కొని 18 నుంచి 25 ఏళ్ల లోపు గల నిరుద్యోగ యువతీ యువకులు అక్టోబర్ 15న సాలూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరగనున్న మినీ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని చెప్పారు. ఆ రోజు ఉదయం 9.00గం.లకు జాబ్ మేళా ప్రారంభం అవుతుందని, కంపెనీ ప్రతినిధులు హాజరై అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీలో ఎంపిక చేసుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కావున ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు తమ వివరాలను https://skilluniverse.apssdc.in వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్ తో పాటుగా బయోడేటా, ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్,ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోతో హాజరుకావాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు. మరిన్ని వివరాలకు 73825 59022, 94947 77553 మొబైల్ నెంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

# షెడ్యూల్డ్ ఏరియాలోని మద్యం షాపుల్లో స్థానిక గిరిజనులకే ప్రాధాన్యత....అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జీవన్ కిశోర్

**పార్వతీపురం పెన్ పవర్ అక్టోబర్ 10 :** షెడ్యూల్డ్ ఏరియా మండలాల్లోని మద్యం షాపుల్లో స్థానిక గిరిజనులకే ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జీవన్ కిశోర్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన జారీచేశారు. నూతన మద్యం పాలసీ విధానంలో భాగంగా షెడ్యూల్డ్ ఏరియాలోని మద్యం షాపులకు ప్రభుత్వం విధి విధానాలను, మార్గ దర్శకాలను జారీచేసిందని చెప్పారు. గ్రామాలన్నీ షెడ్యూల్డ్ ఏరియా కింద నోటిఫై చేయబడిన మండలాల్లోని షాపులకు స్థానిక గిరిజనులు మాత్రమే అర్హులని అన్నారు. ఒకవేళ స్థానిక గిరిజనులు దరఖాస్తు చేయని ఎడల స్థానికేతర గిరిజనులకు అవకాశం కల్పించబడు తుందని పేర్కొన్నారు. మండలంలో కొన్ని గ్రామాలు షెడ్యూల్డ్ ఏరియా కింద నోటిఫై చేయబడి మిగతా గ్రామాలు మైదాన ప్రాంతానికి చెంది ఉన్నట్లయితే అట్టి మండలంలోని షాపు గిరిజనేతర వ్యక్తికి లాటరీలో కేటాయించబడి నట్లయితే ఆ వ్యక్తి తన షాపును మైదాన ప్రాంతంలో మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఒకవేళ గిరిజన వ్యక్తికి లాటరీలో షాపు కేటాయించ బడితే అతను తనకు నచ్చిన చోట షాపును ఏర్పాటు చేసుకోవచ్చుని స్పష్టం చేశారు. షెడ్యూల్డ్ ఏరియాకి చెందిన గ్రామాల్లో షాపును ఏర్పాటుచేయుటకు ఆ సంబంధిత గ్రామసభ తీర్మానం తప్పనిసరి అని తేల్చిచెప్పారు. ఆన్లైన్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించిన షెడ్యూల్ ప్రాంతాలకు చెందిన గిరిజనులు స్థానిక ఎస్.టి సర్టిఫికేట్, ఎంట్రీ పాసులతో ఈ నెల 14వ తేదీన యం.ఎ. నాయుడు కన్వెన్షన్ హాల్‌కు తప్పక హాజరుకావాలని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

# 72వ వార్డు లో భారీ అన్న సమారాధన



**గాజువాక: పెన్ పవర్, అక్టోబర్ 10:**జీవీఎంసీ 72వ వార్డ్ చిన్నగంట్యాడ లో రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యం లో భారీ అన్న సమారాధన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 72వ వార్డ్ ఇన్చార్జ్ సిరట్ల శ్రీనివాస్ హాజరై వారి చేతుల మీదుగా అన్న ప్రసాదాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులు శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని వేడుకొందామని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కరణం శివ, కరణం ప్రకాష్ మరియు రాక్ స్టార్ యూత్ కమిటీ సభ్యులు అనీల్, కేశవ, సిరసపల్లి నాయుడు, కుంచ ఆకాశ్, బాను, మదు, లోకేష్, వాసు, మణిఖంట, క్రిష్ణ, సాయి, దుర్గ, బుల్లి తదితరులు పాల్గొన్నారు.

# 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

## కినపర్తి పంచాయతీ గ్రామ సభ ఏకగ్రీవ తీర్మానం

**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్ 10:** ఏజెన్సీలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ మండలంలోని కినపర్తి పంచాయతీ గ్రామసభఏకగ్రీవంగా తీర్మానించింది. గురువారం కినపర్తి పంచాయతీలో సర్పంచ్ రీమెల శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీలోని మౌలిక వసతుల కల్పనకు, పారిశుద్ధ్య పనులకు, వాటర్ ట్యాంకుల మరమ్మతులకు, అలాగే రిట్టమానుపాలెం గ్రామానికి గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని తీర్మానించారు. అలాగే వలసంపేట రెవెన్యూ గ్రామ పరిధిలోని మునగలమెట్ట గ్రామ సమీపంలో, సర్వే నెంబర్ -51-2లో గల య 4.94ట్లు ప్రభుత్వభూమిలో 32 సెంట్లు భూమి హైవే రోడ్డు నిర్మాణంలో పోగా, మిగతా య 4.62ట్లు భూమిలో గిరిజనేతరులు అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారని, ఈ విషయమై స్థానిక ఇన్చార్జి విఆర్ఓకు చెప్పినా పట్టించుకోలేదని, కనీసం ఆ సైట్ లోనికి వచ్చి చూడలేదన్నారు. ఇక్కడ అక్రమ నిర్మాణాలు ఆపాలని ఈ విషయమై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసేందుకు తీర్మానించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సోమేశ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గౌతమి, వెల్ఫేర్ అసిస్టెంట్ రామలక్ష్మి, సర్వేయర్ సాయి పవన్, వెటర్నరీ అసిస్టెంట్ నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ చిన్నమ్ములు, పలువురు టిడిపి నేతలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# 'పిఎం జన్ మాన్' ఇళ్ల నిర్మాణాలు వేగవంతం.!



- కొయ్యూరు హౌసింగ్ ఏఈ గోవింద్

**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్10:** కేంద్ర ప్రభుత్వం ఆదివాసీల గ్రామాల్లో మంజూరు చేసిన జన మన్ గృహనిర్మాణ పనులను ఆయా గ్రామాల్లో పీవీటిజీ లబ్ధిదారులు వేగవంతం చేసినట్టు మండల గృహనిర్మాణశాఖ ఏఈ గోవింద్ తెలిపారు. ఈ మేరకు మండలంలోని రాజేంద్రపాలెం పంచాయతీ శివారు జోగింపేట లో పిఎం జన మన్ పథకం ద్వారా మంజూరైన 15 ఇళ్లలో 13 ఇళ్లను ప్రారంభి పునాదులు పూర్తి చేసినట్టు ఏఈ తెలిపారు. ఈ పథకం కింద ఒక్కొక్క ఇంటికి ప్రభుత్వం రూ. 2.39 లక్షలు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. గురువారం జోగుంపేట లో నిర్మాణాలు జరుగుతున్న గృహాలను ఏఈ గోవింద్, డిజిటల్ అసిస్టెంట్ దినేష్ లు పరిశీలించి రెండు నెలల్లో ఇల్లు పూర్తి చేయాలని లబ్ధిదారులను కోరారు. మండలంలో గత ఐదేళ్లుగా అసంపూర్తితో నిర్మించి వదిలేసిన ఎన్టిఆర్ పథకంలో ఉన్న 753 ఇళ్ల పై చేపట్టిన ఇంటింటా సర్వే లో 600ఇళ్ల ను గుర్తించినట్టు తెలిపారు. జన మన్ గృహాల నిర్మాణాలకై చేసిన పనులకు వారం రోజుల్లో బిల్లులు అందిస్తున్నామని, పీవీటిజీ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసుకోవాలని ఏఈ గోవింద్ సూచించారు. కార్యక్రమంలో పలువురు హౌసింగ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఐదో షెడ్యూల్ ని నిర్వీర్యం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- భారత్ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజుబాబు ఆరోపణ



**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్ 10:** ఐదవ షెడ్యూల్ ప్రాంతాన్ని నిర్వీర్యం చేయడమే ప్రభుత్వాలు లక్ష్యంగా పెట్టుకున్నాయని భారత్ ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ లో ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం,తూర్పుగోదావరి పరిధిలో ఉన్న షెడ్యూల్డ్ ప్రాంతంతో పాటు కొంత నాన్ షెడ్యూల్ ప్రాంతాన్ని కలిపి దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ లలో రెండవదిగా అరకు పార్లమెంటరీ నియోజకవర్గం గా ఏర్పాటు చేశారు.గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఉన్న 25 పార్లమెంట్ స్థానాలను ఒక్కో పార్లమెంట్ ని ఒక్కో జిల్లాగా చేస్తూ దేశంలోనే రెండవ పెద్దదైన అరుకు పార్లమెంటుని పార్వతీపురం మన్యం,అల్లూరి సీతారామరాజు పేర్లతో రెండు జిల్లాలుగా ఏర్పాటు చేయడం జరిగింది,దాంతో రాష్ట్రంలో ఉన్న 25 పార్లమెంట్ స్థానాలను 26 జిల్లాలుగా చేయడం జరిగింది. మన్యం పార్వతీపురం జిల్లాలో షెడ్యూల్ ప్రాంతం 60 నుండి 70 శాతం వరకు ఉండగా మిగతాది నాన్ షెడ్యూల్ ఏరియాగా ఉంది, కానీ అల్లూరి సీతారామరాజు జిల్లాలో అనంతగిరి మండలంలో ఐదు పంచాయతీలు తప్ప మిగతా ప్రాంతమంతా పూర్తిగా షెడ్యూల్ ఏరియా అంటే సుమారు 99.99 శాతం ప్రాంతం షెడ్యూల్ ఏరియా.ఈ ఐదవ షెడ్యూల్ ఏరియా పూర్తిగా ఆదివాసి ప్రాంతం.ఈ ప్రాంతానికి గాం గంటదొర లేదా మల్లుదొర లేదా ఈ ప్రాంతానికి చెందిన ఆదివాసి స్వతంత్ర సమరయోధుల పేరుతో జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినప్పటికీ,రాష్ట్ర ప్రభుత్వం మీద క్షత్రియుల ఒత్తిడి మేరకు ఈ జిల్లాని అల్లూరి సీతారామరాజు జిల్లాగా నామకరణం చేశారు.ఏ పేరుతో నామకరణం చేసినప్పటికీ షెడ్యూల్ ప్రాంతం అంతా ఒక జిల్లా ఉండటం సంతోషకరం, అయితే జిల్లాల పునర్విభజన సమయంలో జిల్లా కేంద్రంగా అరకు ఉండాలని ఆ ప్రాంతవాసులు,అలాగే చింతపల్లి కేంద్రంగా ఉండాలని ఈ ప్రాంత వాసులు డిమాండ్ చేసినప్పటికీ ప్రభుత్వం పాడేరుని జిల్లా కేంద్రంగా ప్రకటించింది.కొద్ది నెలల క్రితం ఏర్పడిన కూటమి ప్రభుత్వం 26 జిల్లాలని 30 జిల్లా లుగా ఏర్పాటు చేస్తారని ప్రచారం జరుగుతుంది.దీనిలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంగా నర్సీపట్నం అని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రస్తుత కేంద్రముగా ఉన్న పాడేరు లోనే జిల్లా కేంద్రం ఉంచాలని లేదనుకుంటే విశాలమైన ప్రభుత్వ భూములు ఉన్న చింతపల్లిలో కానీ లేదా పర్యాటక కేంద్రం అరకులో కానీ, లేదా జిల్లాలో మరో రెవెన్యూ డివిజన్ రంపచోడవరంలో కానీ చింతూరులో కానీ జిల్లా కేంద్రం పెట్టడానికి అవకాశం ఉంది,కానీ ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతాన్ని నిర్వీర్యం చేయాలన్న ఉద్దేశంతోనే నాన్ షెడ్యూల్ ప్రాంతమైన నర్సీపట్నం జిల్లా కేంద్రం చేయాలని చూస్తున్నారు,దీనిని ఆదివాసీలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. ఆదివాసీల మనోభావాలను దెబ్బతీయకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానిదే.లేదంటే మరొక్కసారి ఈ ప్రాంతం భగ్గుమంటుంది.కూటమి నాయకులు దాగుడు మూతలాడకుండా ఐదవ షెడ్యూల్డ్ న్ని కాపాడకోవడానికి ప్రయత్నం చేయాలి.లేదంటే కూటమి నాయకులను గ్రామాల్లోకి రానివ్వరు.కూటమిలో ఉన్న తెదేపా,బిజెపి,జనసేన నాయకులే కాకుండా జిల్లాలో ఉన్న వైయస్సార్ సిపి ఎంపీ,ఎమ్మెల్యేలు,మిగతా ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.

# హంసభందలో ఇల్లు నిర్మాణానికి భూమిపూజ






- పంచాయతీలో 153 మంది లబ్ధిదారులకు మంజూరైనా గృహాలు
- బరడ పంచాయతీ సర్పంచ్ సీసా పార్వతి, ఎంపీటీసీ కోడా నబ్బో.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 10.**మండలంలో గల బరడ పంచాయతీ, హంస బంధ గ్రామంలో పీఎం జన్ మన్ పథకం కింద నూతనంగా మంజూరు అయిన గృహాలు నిర్మించుటకు భూమి పూజ కార్యక్రమాని బరడ పంచాయతీ సర్పంచ్ సీసా పార్వతి, ఎంపిటిసి కోడా నబ్బో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం క్రింద బరడ పంచాయతీ పరిధిలో 153 గృహాలు మంజూరు అయ్యాయని, ఒక ఇల్లు నిర్మాణానికి రెండు లక్షల నలభై వేల రూపాయలు ప్రభుత్వం కేటాయించిందని, లబ్ధిదారులు దీనినీ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పీవీటీజీ తెగకు చెందిన కోదు, గదభ, పొర్జా, కేంగు పోర్జా, దొందు పోర్జా, డీడోయ్ పోర్జా, కోలాయి పోర్జా కులస్తులకు ఇల్లులు మంజూరు అయ్యాయని అన్నారు. లబ్ధిదారులు వెనువెంటనే గృహాలు నిర్మించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోడా విక్రమ్, నరియా శుక్ర, కిల్లో బిస్నాథ్, మఠం శుక్ర, పద్మనాభం, జమున, పూర్తిమ, కౌసులమ్మ, సుసంతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈనెల 14 నుండి 20 వరకు పల్లె పండుగ

కొయ్యూరు ఎంపీడీవో మేరీ రోజ్ వెల్లడి




**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్ 10:** ఈనెల 14 నుండి 20వ తారీఖు వరకు మండలంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మేరీ రోజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అటుపై 21వ తేది నుండి గ్రామాల్లో ముందుగా తీర్మానించిన అభివృద్ధి పనులు ప్రారంభించాలన్నారు. జనవరి నాటికి పూర్తి చెయ్యాలన్నారు. ఈ ఏడాది ఆగస్టు 23న మండలంలోని ఈ దగ్గర గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభల్లో చేసిన తీర్మానములు బట్టి పల్లె పండుగ కార్యక్రమం లో పనులు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో వివరించారు.

# శ్రీ విజయ దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న పి.ఎన్.బి అధినేత పోతిన నగేష్





**(మధురవాడ - అక్టోబర్ 9)** మధురవాడ టైలర్స్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గాదేవి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవములను పురస్కరించుకొని శ్రీ సరస్వతి దేవి అవతారంలో కొలువుతీరిన అమ్మవారిని
బుధవారం రాత్రి పి.ఎన్.బి అధినేత పోతిన నగేష్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ శర్మ అమ్మవారి తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేసి దంపతులను శాలువతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు బంగారు సుబ్బారావు,బంగారు లక్ష్మీ ధర్మకర్త మండల సభ్యులు,బంగారు ప్రకాశ్, బంగారు అశోక్ కుమార్, బంగారు ఝాన్సీ ,తెంటు మాధవి, వట్టికుల నాగమ్మ తదితరులు పాల్గొన్నారు

# దుర్గాదేవి అవతారంలో అమ్మవారు..!

మహిళల బతుకమ్మ బోనాల పండుగ




**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్ 10:**దేవి నవరాత్రులు సందర్భంగా కొయ్యూరులో వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో ఎనిమిదవ రోజు గురువారం దుర్గాదేవి అవతారం చూసి భక్తులు తరించిపోయారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు చే బతుకమ్మ బోనాలు కార్యక్రమం ఎంతో ఆధ్యాత్మికంగా నిర్వహించారు. అలాగే గురువారం గవర్నమెంట్ హై స్కూల్ గ్రౌండ్లో పడిపూజ కార్యక్రమాన్ని మేడిపోయిన చిన్న, సత్య దంపతులచే ఎంతో భక్తిశ్రద్ధలతో జరిపించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా, ఈ కార్యక్రమానికి ఎం వి.వి ప్రసాద్, అనిశెట్టి చిరంజీవి, మాకాడ బాలరాజు, మొట్టడం రాజశేఖర్, మగాడు రాజశేఖర్, గాలి దేవుడు, వీరయ్య దొర తదితరులు పాల్గొన్నారు.

# భారీ స్థాయిలో రన్ ఫర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్




**ఏ యు.పెన్ పవర్ విశాఖపట్నం అక్టోబర్ 10 :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించు కొని నవంబర్ 26 న విశాఖపట్నం ఆర్కే బీచ్ లో లో భారీ స్థాయిలో రన్ ఫర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనే కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించి ద్వారా భారత రాజ్యాంగం యొక్క గొప్పతనా న్ని, రాజ్యాంగం ద్వారా పౌరులకు సంక్రమించిన ప్రాథమిక హక్కులను, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, పరమత సహనం సోదర భావాన్ని పెంపొందించేందుకు రాజ్యాం గం కల్పించిన రక్షణలను ప్రజలకు తెలియపరి చేందుకు ఉద్దేశించిన కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించాలని ఎస్సీ,ఎస్టీ,బీసీ మరియు మైనారిటీ ఆలుమ్నీ వెల్ఫేర్ అసోసియే షన్ సొసైటీలి ఆధ్వర్యంలో ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థి పరిశోధక బోధన మరియు బోధనేతర సిబ్బంది, అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ, భీమ్ సేన వార్ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న రన్ ఫర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఆంధ్ర యూనివర్సిటీ ఇన్చార్జి ఉపకులపతి ఆచార్య జి. శశి భూషణ రావు ఆవిష్కరించారు. ఇంచార్జ్ ఉపకులపతి తో పాటు ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ధనుంజయ్, ఆంధ్ర యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ఆచార్య యం. వి. రాజు, ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనారిటీ ఆలుమ్నీ వెల్ఫేర్ అసోసియే షన్ సొసైటీ అధ్యక్షులు ఆచార్య కోటి జాన్, ప్రధాన కార్యదర్శి ఆరేటి మహేష్ బాబు, స్టాటి స్టిక్స్ విభాగం పూర్వ ఆచార్యులు ఆచార్య వివేకానంద మూర్తి, డాక్టర్ బోరుగడ్డ మోహన్ బాబులి ఆంధ్ర యూనివర్సిటీ ఎస్సీ ఎస్టీ, బీసీ–సి టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆచార్య టి షారోన్ రాజు, అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్ట్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ ఆలీ, డాక్టర్ వి. హరిబాబు, డాక్టర్ బోరుగడ్డ సుబ్బయ్య, భీమ్ సేన వార్ ప్రతినిధి డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఏ యు టి ఎన్ టి యు సి ప్రతినిధి సత్యనారా యణ, గెస్ట్ ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ సిహెచ్ ప్రసాద్, డాక్టర్ సుధీర్, డాక్టర్ శిరీష్ కుమార్, డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ అంబేద్కర్, సాగర్, డాక్టర్ రంగనాథ రాయ్ తదితరులు పాల్గొని నవంబర్ 26న ఆర్కే బీచ్ లో జరుగు రన్ ఫర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని, ఈ కార్యక్రమానికి వేలాదిగా విద్యార్థులు ఉద్యోగులు మరియు విశాఖపట్నం ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మరియు రాష్ట్ర మంత్రి లను, శాసన సభ సభ్యులను, శాసనమండలి సభ్యులను మరియు ఐ.ఏ.ఎస్ మరియు ఐ.పీ.ఎస్ అధికారులను ఆహ్వానిస్తామని నిర్వా హకులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రేషన్ సదుపాయాన్ని ఉచితంగా కల్పిస్తా మని, కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి టీ షర్టు ఉచితంగా అందజేస్తామని, ఈ కార్యక్రమం ఆర్కే బీచ్ నుండి వై.ఎం.సి.ఏ వరకు కొనసాగు తుందని తదుపరి బహిరంగ సభతో కార్యక్రమం ముగుస్తుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి పదివేల మంది భారీ స్థాయి లో హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

## చింతపల్లి డిఎఫ్ఓగా బాధ్యతలు స్వీకరణ



**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 10 :** చింతపల్లి డీఎఫ్ఓ గా వై వెంకట నరసింహారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు ఇప్పటివరకు డిఎఫ్ఓ పనిచేసిన సూర్యనారాయణ పడాల్ ఏలూరు బదిలీ అయ్యారు, దీంతో గిద్దలూరు నుండి వై వెంకట నరసింహారావు ను చింతపల్లి డిఎఫ్ఓ గా నియమించారు చింతపల్లి డివిజన్ పరిధిలో ఉన్న అటవీశాఖ సిబ్బంది నూతన డిఎఫ్ఓను మర్యాదపూర్వకంగా కలిశారు

## శ్రీ దుర్గాదేవి నవరాత్రులు సందర్భంగా..

**అమ్మవారిని దర్శించుకున్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు**





**గోపాలపట్నం, పెన్ పవర్, అక్టోబర్ 10 :** దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన దుర్గాదేవి నవరాత్రులకు పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు పెతకం శెట్టి గణబాబు పాల్గొన్నారు. జీవీఎంసీ 92వ వార్డు, వెంకటాపురం, మూడు గుళ్ళు దగ్గర ఉన్న దుర్గాదేవి అమ్మవారినీ దర్శించుకొని, అన్న సమారాధనలో పాల్గొని ఆయన చేతుల మీదగా అన్నసంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# దసరా హడావుడి ప్రారంభం


**అధిక ధరలు ఉన్నప్పటికీ పూజ సామాగ్రి కొనుగోలులో వెనుకాడని భక్తులు.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 10.** దసర సమయంలో కనిపించే హడావుడే వేరు. ముంచంగిపుట్టు మండల కేంద్రంలో దసరా పండగ హడావుడి ప్రారంభం. వానలు వరదలతో ఇన్నాళు ఇబ్బంది పడ్డ ప్రజానీకం దసరా వేడుకకు సిద్ధమయ్యారు. దసరా పండుగను ఆనందంగా జరుపుకోవాలని ప్లాన్ చేసుకుంటున్నారు. పిల్లలంతా ఎంతో హుషారుగా ఉన్నారు. అయితే నిత్యవసర సరుకులు మాత్రం అమాంతం పెరిగిపోయాయి. కూరగాయల ధరలు ఆకాశాన్ని తాకాయి. దీంతో సామాన్య ప్రజలకు చుక్కలు కనిపిస్తున్నాయి. అధిక ధరలు ఉన్నప్పటికీ ప్రజలు పూజ సామాగ్రి కొనుగోలు చేయుటలో వెనుకాడుట లేదు. గత ఏడాది కన్న ఈ ఏడాది పూజ సామగ్రిలు అధిక ధరలు ఉన్నప్పటికీ దసరా పండగ నేపథ్యంలో పూజలు చేయాల్సిన తప్పనిసరి పరిస్థితి. ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గురువారం దసరా పండుగ హడావుడి మాములుగా లేదు. మండల వాసులు దసరా ఉత్సవాలో మునిగిపోయారు.

# అధ్యాయన యాత్ర అర్థం తెలుసా,,,,!





అంగీకార పత్రము

గౌరవ కమిషనర్,
మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ, విశాఖపట్నం, వారికి,

ఆర్యా!

దక్షిణ భారతదేశములోని కోయంబత్తూర్, మైసూర్ మరియు బెంగుళూరు మునిసిపల్ కార్పొరేషన్ లలో అమలౌతున్న వినూత్న అభివృద్ధి కార్యక్రమాలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలు, త్రాగు మరియు మురుగునీటి వ్యవస్థల నిర్వహణ పన్నుల వసూళ్లు ఆర్థిక వనరుల నిర్వహణ మొదలగు విషయాలపై అధ్యయనము చేయుటకు తేది. 20.10.2024 నుండి 27.10.2024 వరకు తలపెట్టిన గౌరవ వార్డు మెంబర్ల అధ్యయన యాత్ర (స్టడీ టూర్) లో పాల్గొనుటకు నా సంపూర్ణ ~~సమ్మతిని~~ / అసమ్మతిని తెలియజేయుచున్నాను.

తేది:- 07.10.2024

ఇట్లు,
సంతకం: P.L.U.N. Mutty
శ్రీ/శ్రీమతి/కుమారి P.L.U.N. Mutty Yadav
22 వ వార్డు మెంబరు/కో ~~ఆప్షన్~~ మెంబరు
మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ, విశాఖపట్నం.

(సమ్మతి తెలియజేసిన గౌరవ సభ్యులు వారి ఆధార్ కార్డు నకలు జతపరచగలరు)

- మన నగరాన్ని అధ్యాయనం చేయండి
- కార్పొరేటర్ల అధ్యాయన యాత్రకు మేము వ్యతిరేకం
- జనసేన పార్టీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం అక్టోబర్ 10:** ఈ నెల 20 నుంచి 27 వరకు వారం రోజులు పాటు జీవీఎంసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అధ్యాయన యాత్ర ను వ్యతిరేకిస్తున్నట్లు జనసేన పార్టీ కార్పొరేటర్ మూర్తి యాదవ్ ఓ ప్రకటనలో తెలియజేశారు.

దక్షిణ భారతదేశంలోని కోయంబాత్తూరు,మైసూర్,బెంగళూరు ప్రాంతాలు సందర్శన యాత్ర ను వ్యతిరేకించిన అయన జీవీఎంసీ 98 వార్డులో ఏ వార్డులో ని కనీసం వీధి దీపాలు వేలగని పరిస్థితిని, నగరంలో నాణ్యమైన రోడ్లు లేవు...నగర పాలక సంస్థ నిధులతో విహార యాత్ర సోకులేల...అంటూ ఎద్దేవ చేశారు.మరో వైపు అప్పుల్లో జివిఎంసి నిర్వహణ చేస్తూ కోట్ల రూపాయలు ఖర్చు చేసి అధ్యాయన యాత్రలు ఖర్చు చేయడాన్ని తాను వ్యతిరేకినని, ముక్కు పిండి ఆస్తి పన్ను వసూలు చేస్తారు...ప్రజా సౌకర్యాల విషయంలో నిర్లక్ష్యం గా నిలుస్తారా,,,!

ఏటా అధ్యయనం పేరుతో జల్సాలకు అడ్డే లేదు

విశాఖ వాసులకు పన్ను పోట్లు...విహార యాత్రలలో కార్పొరేటర్లకు సూట్లు...

అధ్యాయన యాత్ర నిరాకరిస్తూ కమిషనర్ కు లిఖిత పూర్వకంగా నిరసన తెలియజేస్తూ ఫిర్యాదును అందజేశారు.

# జగన్ కి పంచలోహాల శ్రీవారి విగ్రహాన్ని బహుకరించిన వాసుపల్లి

- మాజీ సీ.ఎం జగన్ తో వాసుపల్లి భేటీ
- మత్స్యకారులను చిన్నచూపు చూస్తున్న చంద్రబాబు
- కానరాని పెంచిన మత్స్యకార భరోసా
- బుడమేరు వరదల్లో మత్స్యకార సేవలు తీసుకోవాల్సింది.
- అండగా నిలవాలని జగన్ పిలుపు

**విశాఖ దక్షిణం,పెన్ పవర్, అక్టోబర్ 10 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డినీ దక్షిణ నియోజకవర్గ సమన్వ యకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ గురువారం ఉదయం విజయవాడ కార్యాల యంలో భేటీ అయ్యారు. పలు రాజకీయ అంశాలపై మాజీ సీ.ఎంతో వాసుపల్లి గణేష్ కుమార్ కాసేపు చర్చించారు. మత్స్యకారులకు అందాల్సిన భరోసా పట్ల రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని జగన్ సూచించారన్నా రు. వాసుపల్లి గణేష్కుమార్ మాట్లాడుతూ ,

మత్స్యకారులకు జగన్మోహన్ రెడ్డి ఎంతో అండగా నిలిచారని, అటువంటిది ఎన్నికల ముందు చంద్రబాబు మత్స్యకారులకు 10,000 ఇస్తున్న భరోసా 20, 000 పెంచుతామని మభ్య పెట్టి అధికారంలోకి వచ్చి చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా భరోసా విస్మరించిందని వాసుపల్లి గణేష్ కుమార్ విమర్శించారు. మత్స్యకారుల ను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని, ధ్వజమెత్తా రు. విజయవాడలో వచ్చిన బుడమేరు వరదలు సమయంలో మత్స్యకార గజ ఈతగాళ్లు సాయం ప్రభుత్వం తీసుకుని వుంటే ప్రజలకు సత్వర సేవలు అందేవన్నారు. వారికి కూడా తాత్కాలిక ఉపాధి దొరికేది అని అభిప్రాయ పడ్డారు. అలా గే, వాలంటీర్లు వున్నా సరే ప్రభుత్వ సాయం ప్రజలకు సకాలంలో చేరి వుండేది అన్నారు. ఇదేనా చంద్ర బాబు నాయుడు 40 ఇయర్స్ ఇండస్ట్రీ అనుభవం అని ఆయన ఎద్దేవా చేశారు.ఇప్పటికే రాష్ట్రంలో ప్రజలకు జగన్మో హన్ రెడ్డి అధికారంలో లేని లోటు కనిపిస్తోంద న్నారు. వందరోజుల పాలనకే నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటించారని, అందని కాడికి దోచుకునే విధంగా పది రోజులకు గానూ మూడు పూటల భోజనాలకు ఏకంగా రూ.250 రూపాయలు చొప్పున 368 కోట్ల రూపాయలు, కేవలం అగ్గిపెట్టెలు కొవ్వొత్తుల కోసం రూ. 21 కోట్లు ఖర్చును చూపించి చంద్రబాబు ప్రభుత్వం దోచుకోవడం సిగ్గుచేటు అన్నారు. అలాగే, విశాఖ వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ తో సమన్వయం చేసుకుంటూ వచ్చే ఏ పి జమ్లి ఎలక్షన్లో ఎమ్మెల్యే సీట్లు అన్ని కైవసం చేసుకోవాలని జగన్ సూచించారు అన్నారు. జగన్మోహన్ రెడ్డికి తిరుమల తిరుపతి వెంకటే శ్వర స్వామి ఆశీస్సులు మెండుగా ఉన్నాయని త్వరలో ఆంధ్రప్రదేశ్ కి మళ్ళీ ముఖ్యమంత్రి అయ్యి అండగా నిలవనున్నా రని వాసుపల్లి గణేష్ కుమార్ స్పష్టం చేశారు.



## వెంకటేశ్వర స్వామి ఆలయంలో చందన లక్ష్మి అవతారంలో అమ్మవారు దర్శనం



**గాజువాక: పెన్ పవర్, అక్టోబర్ 10:** జీవీఎంసీ 65 వ వార్డు వాంబే కాలనీ లో గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని చందన లక్ష్మి అవతారాలలో ఈరోజు ఎనిమిద వరోజు అలంకారం పురస్కరించుకుంటూ అమ్మవారు చంద్ర లక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాండ్రగి జయరాజు, మిట్టాని అప్పల రెడ్డి ప్రధాన పూజలో పాల్గొన్నారు.ఆలయ ప్రధాన అర్చకులు ప్రదిప్ చంద్ర , సహాయ అర్చకులు తాతయ్య చార్యులు చేతులు మీదుగా ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించబడినవి. సాయంత్రం 6 గంటల నుండి లక్ష్మి సహస్ర నామార్చనతో విశేష పూజాది కార్యక్రమం జరగబోతుంది అమ్మవారి నవరాత్రుల లో భాగముగా ఒక్కొక్క అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చే విధంగా అలంకరణ జరగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారి దర్శించుకుని అమ్మవారి కరుణ కటాక్షాలు అందుకుంటారని అమ్మవారి కృపకు పాత్రులు అవుతారని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో కొవిరి జానకి,బి ఉషారాణి, బి వరలక్ష్మి, హిమజ, గవరలక్ష్మి, చిట్టమ్మ, నాగమణి, పండూరి సత్యవతి,తదితరులు పాల్గొన్నారు..

## పరిశుభ్రత కి ప్రతిరూపం మీరు

- పారిశుధ్యం పై యుద్ధవిరులకు చిరు సత్కారం
- కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం





**గాజువాక : పెన్ పవర్, అక్టోబర్ 10:** పరిశుభ్రతకి ప్రతిరూపం మీరు, పురుటి భూమి స్వచ్ఛతకి శ్రమతో శుభ్రం చేసే మీ సంకల్పం వర్ణించలేనిది అని రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం అన్నారు. గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధిలో వడ్లపూడి రామాలయం ప్రాంగణంలో పారిశుద్ధ కార్మికులకు సత్కారం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం పాల్గొని కార్మికులకు సాలువ మరియు మెమొంటోతో సత్కరించి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని విపత్తు సమయంలో విస్తృత సేవలు అందించిన కార్మికులందరికీ మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి కో కన్వీనర్ లక్కరాజు సోమరాజు, టిడిపి జిల్లా నాయకులు కర్రి కన్నారావు, సీనియర్ నాయకులు, ప్రగడ దానయ్య, బిజెపి వార్డు అధ్యక్షులు సురేష్, ద్రోణాద్రి అప్పలనాయుడు, ఆనంద్ కుమార్, కణితి ఈశ్వరరావు ,కనక సత్యం,జాన్ రమేష్, జోసెఫ్, జి.కనకరాజు, కడుపుట్ల శ్రీను,ఏటీయన్ మూర్తి,దాలయ్య,ఆదినారాయణ,మాటూరి రాము,చక్రవర్తి,పరమానందయ్యా,పరమేశ్వరరావు, మింది పెరయ్య,కర్రి కృష్ణ, సుందరపు అప్పలరాజు,కర్రి సన్యాసిరావు,శానిటరీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, మరియు పారిశుద్ధ కార్మికుల, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న..

**కర్ణాటక సీఎం సెక్రెటరీ త్రిలోకచంద్ర దంపతులు**



**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 10 :** శ్రీ వరాహాలక్ష్మీ నృసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలంలో గురువారం సాయంకాలం గవర్నమెంట్ ఆఫ్ కర్ణాటక సెక్రటరీ టు సీఎం త్రిలోకచంద్ర ఐఏఎస్ వారు కుటుంబ సమేతంగా శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. వీరు స్వామివారి సహస్రనామార్చన పూజలో పాల్గొన్నారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్యులు ఆలయ పర్యవేక్షణ అధికారి జివివిఎస్ కే.ప్రసాద్ స్వాగతం పలికారు. ముందుగా కప్పస్తంభము ఆ లింగనం చేయించి, బేడా మండపం ప్రదక్షణ కావించిన తర్వాత స్వామివారి దర్శనం, అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనమిచ్చి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, ఆలయ పర్యవేక్షణాధికారి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## 90వ వార్డులో..
# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ బొమ్మిడి







**ఎన్ఏడి, పెన్ పవర్, అక్టోబర్ 10 :** జీవీఎంసీ 90వ వార్డు సమస్యలకు లేదు ఆస్కారం..అవి వెంటనే పరిష్కారం అవుతాయని వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ అన్నారు. సుసర్ల కాలనీ పాస్ట్రీ చెఫ్ అనుకొనియున్న సీసీ డ్రైన్ పూడిక పేరుకుపోయి, చిన్న పాటి వర్షాలకు డ్రైన్ నిండి బాజిజంక్షన్ ఐసిఐసిఐ బ్యాంక్ వరకు ఉన్న సీసీ డ్రైన్లో మురుగునీరు నిండి బయటకి వచ్చి తీవ్రమైన దుర్గంధం రావడంతో స్థానిక కాలనీ వాసులు సమస్యను ఎమ్మెల్యే గణబాబు మరియు కార్పొరేటర్ బొమ్మిడి రమణ దృష్టికి తీసుకురాగా శాసనసభ్యులు గణబాబు సూచన మేరకు రూ.14.85 లక్షల జీవీఎంసీ వార్డు అభివృద్ధి నిధులు మంజూరు చేయించి, నేడు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఈఈ రత్నాకర్ రెడ్డి, ఏఈ వెంకట లక్ష్మీ, విశాఖ జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు నరవ పైడిరాజు, జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ విభాగం వర్క్స్ ఇన్స్పెక్టర్లు రామ కృష్ణ, సోమేశ్, స్థానిక కాలనీ వాసులు రాజేంద్ర చౌదరి, గుణ, ధర్మారావు, గాయత్రి, చైతన్య, గాంధీ, పైడిమాంబ కాలనీ ప్రతినిధులు రండి నాగరాజు, సిహెచ్ నాగరాజు, తాడివలస వెంకట్ రావు, కెల్లా అప్పలరాజు, టిడిపి నాయకులు యలమంచిలి కిశోర్, శ్రీనివాస్ పట్నాయక్, వేగి వెంకట్రావు, పోతాల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబుకు శుభాకాంక్షలు

అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్





**పాయకరావుపేట పెన్ పవర్ సెప్టెంబర్ 11 :** విజయవాడ ఆటోనగర్ లో ఏపీహెచ్సీ కార్యాలయంలో ఈరోజు మధ్యాహ్నం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా తెలుగుదేశం సీనియర్ నాయకులు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు జిల్లా కూటమి నాయకుల సమక్షంలో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు శ్రీ సీ.ఎం రమేష్ దుశ్శలువ తో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాభినందనలు తెలియజేశారు.కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా శాసనసభ్యులు మరియు బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు విశాఖ జిల్లా టిడిపి అధ్యక్షులు గండి బాబ్జి మరియు జిల్లా కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.డిఏ ప్రభుత్వం 100 రోజులు పాలనలో

- గోసంరక్షణ పేరుతో దాడులు - సి.పి.ఐ
- రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి సత్యనారాయ ణ మూర్తి




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం అక్టోబర్ 10 :** ఉత్తర భారతదేశంలో గో సంరక్షణ పేరుతో మైనారిటీలు, దళితులు, గిరిజనులపై బీజేపీ, ఆర్ఎస్ఎస్ శ్రేణులు దాడులు రోజురోజుకి పేట్రేగిపోతున్నారని నూతన వాహనాలు సమాకూర్చి వారిని అన్ని ప్రాంతాల్లో తిరగి దాడులు ముమ్మరం చెయ్యమని పురి గొల్పుతున్నారని సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్యనారాయణ మూర్తి విమర్శించారు. గురువారం విశాఖ సిపిఐ జిల్లా కార్యాలయంలో కార్యవర్గ సభ్యుడు జి. ఎస్. జె. అచ్చుతరావు అధ్యక్షతన జరిగిన పార్టీ సమితి సమావేశంలో సత్యనారా యణమూర్తి మాట్లాడుతూ హరియాణాలో ఇంటర్ పాసైన విద్యార్థిపై పైచాచికంగా డాడి చేస్తే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కనీసం ఖండించలే దని, కోల్కత్తా అర్జీకర్ హాస్పిటల్ లో పనిచేస్తున్న జూనియర్ వైద్యరాలుని అత్యాచారం చేసి హత్య చేశారని, గుజరాత్లో ఎస్ ఎస్ సి చదువు తున్న బాలిక ప్రైవేట్ నుండి ఇంటికి వెళుతుం డగా దుండగులు హత్య చేసినా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మట్లాడకపోవడం విచారకరమ ని, ఒరిస్సాలో సైన్యంలో పదవి విరమణ పొందిన సైనికుడిపై దుండగులు దాడి చేస్తే అక్కడ కూడా ఎటువంటి చర్యలు లేవని పోలీస్ స్టేషన్ కు వెళ్లి పిర్యాదు చేస్తే పోలీసులు తిరిగి వారిపైనే కేసు పెడతామని బెదిరించడం అన్యాయమని, మధ్యప్రదేశ్ ఇండోర్ లో సైనికుల శిక్షణ కేంద్రంలో హత్య జరిగితే ఎవరు పట్టించుకోలేదని, మణిపూర్ లో హింసలు చెలరేగి సంవత్సరం అవుతున్నా ఆదుకోవ డంలో కేంద్రం ప్రభుత్వం పూర్తిగా విఫలమైనదని ఆవేదన వ్యక్తం చేశారు,సెబీ అధిపతి మాదవి బుచ్ ఆదాని కంపెనీలలో పెట్టుబడులు పెట్టిన . ట్లు హిడెన్ బర్గ్ రెండొవ నివేదికలో స్పష్టంగా చెప్పినా కేంద్రం ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని, ఆమె ఐసిఐసిఐ బ్యాంకులో కూడా విధులు నిర్వహిస్తూ రెండు చోట్ల వేతనాలు తీసుకుంటున్నారని నివేదిక లో పొందుపరచినా ప్రధానమంత్రి నిమ్మకు నీరెత్తి నట్లు వ్యహరిస్తున్నారని అన్నారు. మన దేశం లో షేర్ మార్కెట్ లో వంద మంది పెట్టుబడులు పెడితే కేవలం ముగ్గురుకి మాత్రమే లాభాలు వస్తున్నాయని ఇదో పెద్ద మోసమని, ఇంకోపక్క జిఎస్టి పై పెద్దవాల్లకి రాయితీలు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం చిల్లర వ్యాపారస్తులను వేదిస్తుందని ఇటీవల ఒక చిల్లర వ్యాపారి జిఎస్టి కట్టడానికి నా దగ్గర కట్టుకున్న బట్టలు తప్ప ఏమిలేవని నడిరోడ్డుమీద బట్టలు విప్పి నిరసన తెలిపాడని అన్నారు. వందేభారత్ లాంటి 130 కీ "మీ హై స్పీడ్ రైల్లు ప్రవేశపెట్టి భారతీయ రైల్వే లను ఉద్ధరిస్తున్నామని చెపుతున్న కేంద్ర ఎన్డిఏ ప్రభుత్వం ఇప్పటి వరకు ఉన్న మెయిల్, రాజధాని ఎక్స్ప్రెస్ లు గంటకు 134 కీ "మీ "స్పీడ్ వెళుతున్నాయని స్టేషన్లు తగ్గించి ధరలు పెంచి రైల్వేలను ప్రైవేట్ వ్యక్కుల చేతుల్లో పెట్టడానికి పన్నాగం పన్నుతున్నారని, ఇప్పటికే రైల్వేలో క్లినింగ్, శానిటేషన్ తదితర వన్ని ప్రైవేట్ పరం చేశారని విమర్శించారు.

మన రాష్ట్ర ప్రభుత్వం 100 రోజులు పాలన లడ్డు అంశం తెరమీదకి తీసుకొచ్చి ఇదే రాష్ట్ర ప్రధాన అంశంగా చేసి ఇసుక సమస్య వలన భవన నిర్మాణ కార్మికులు ఉపాధిపోయి నా,నిత్యావసర వస్తువులు, కూరగాయలు ధరలు విపరీతంగా పెరిగినా పట్టించుకోకపోవ డం సరికాదన్నారు. కేంద్రం బడ్జెట్లో అమరావతి నిర్మాణం కోసం 15 వేల కోట్లు ప్రకటించిన కేంద్రం ఇప్పుడు ప్రపంచ బ్యాంకు నుండి ఋణం ఇప్పిస్తామని అందుకు కేంద్రం హామీ ఉంటుందని చెప్పడం, పోలవరం ప్రాజెక్టుకు 7 వేల కోట్లు ఇస్తామనడం దానితో రెండు సంవత్సరాలలో మొదటి దశ పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పడం ఇవన్నీ జరిగినప్పుడు మాత్రమే ప్రజలకు మేలు జరుగుతుందని, రైల్వే జోన్ డిసెంబరు లో శంకుస్థాపన చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెపుతున్నది తప్ప కేంద్రం తరుపున ఎవ్వరు చెప్పడం లేదని తెలిపారు. విశాఖ ఉక్కుని కేంద్రం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు చెపుతున్నారని కేంద్రం మాత్రం స్పష్టంగా ప్రభుత్వ రంగం పరిశ్రమలు ప్రైవేట్ పరం చేస్తామని మొదటి నుండి చెపుతున్నాదని, విశాఖ ఉక్కు కోసం ప్రతిప . క్షంలో ఉండగా టీడీపీ ప్రజా ప్రతినిధులు రాజీనామాకైనా వెనుకాడమని తెలిపారని ఇప్పుడు రాజీనామా చెయ్యవలసిన పనిలేదని ఎన్డిఏ లో మీరు భాగస్వామ్యమై ఉన్నారు కదా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు మోడీని ఒప్పిం చి విశాఖ ఉక్కును కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు, కార్యవర్గ సభ్యులు ఎ. విమల, కసిరెడ్డి సత్యనారాయణ, జి ఎస్ జె అత్యుత రావు, కె సత్యాంజనేయ, ఎస్ కె రెహమాన్, ఆర్ శ్రీనివాసరావు, ఎం మన్మధరావు, పి చంద్రశేఖర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ స్వామివారి స్వర్ణ పుష్పార్చన







**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 10 :** శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో గురువారము ఆలయ వైదిక సిబ్బంది ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు సంపెంగలతో అత్యంత వైభవంగా స్వర్ణపుష్పార్చన, జరిపించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి తెలియజేశారు. ఉదయం స్వామివారికి స్వర్ణపుష్పార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అత్యంత వైభవంగా, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణపుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

# అంగరంగ వైభముగా స్వామి వారి నిత్య కల్యాణం







**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 10 :** దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# విశాఖ శ్రీ శారదా పీఠంలో..

- మహాకాళి అలంకారంలో అమ్మవారి దర్శనం
- భక్తులచే స్వయంగా గోపూజ
- ఆధ్యాత్మిక శక్తిని నింపిన రాజ శ్యామలా సహిత చండీ యాగం
- సువాసిని పూజ, కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు, చిన్నారులు







**పెందుర్తి, పెన్ పవర్, అక్టోబర్ 10 :** విశాఖ శ్రీ శారద పీఠంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు దిగ్విజయంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాలు, భక్తుల ఆధ్యాత్మిక జీవితం లో ఒక మైలురాయిగా నిలుస్తున్నాయి. ఈ రోజు మహాకాళి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు.. సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులకు అమ్మవారి దర్శనం ఆధ్యాత్మిక శక్తిని పెంచింది. ఉత్సవాల సందర్భంగా, తెల్లవారుఝామున పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి, ఉత్తరాధికారి శ్రీ స్వాతమానందేంద్ర సరస్వతి స్వామి చేతుల మీదుగా శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించబడ్డాయి. పీఠ ప్రాంగణంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు, తమ హృదయాలలో భక్తి భావాన్ని నింపుకుని అమ్మవారి సేవలో తమ సమయాన్ని గడిపారు. భక్తులే స్వయంగా గో పూజ నిర్వహించారు. అనంతరం వేద మంత్రోచ్చరణల మధ్య భక్తుల గోత్ర నామాలతో నిర్వహించిన రాజ శ్యామలా సహిత చండీ యాగం, అచంచలమైన శక్తిని భక్తులకు అందించింది. ఒక మహిళను సాక్షాత్తు అమ్మవారి రూపంగా భావిస్తూ నిర్వహించిన సువాసిని పూజలో మహిళలు పాల్గొన్నారు. ఈ సువాసిని పూజలో పాల్గొనడం తమ పూర్వజన్మ సుకృతంగా భక్తులు భావిస్తున్నారు. అనంతరం నిర్వహించిన కుంకుమార్చనలో మహిళలో, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకోవడం తమకు అనిర్వచనీయమైన అనుభూతినిచ్చిందని భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.